# Disaster Management Training Programme

## 30th August, 2017



Dr. V. Narayana Rao, Principal addressing the gathering



Speech by Dr. Illa Ravi, Academic Advisor, CCE Office





Students at the Programme



Vote of thanks by Sri V. Seshagiri Rao, NSS Officer



Felicitation to Dr. Illa Ravi, Academic Advisor, CCE Office










# PAPER CLIPPINGS

### సామాజిక సేవలో

## యువత భాగస్వాములు కావాలి



సభలో మాట్లాడుతున్న ఇళ్ల రవి

పాతబస్తీ, ఆగస్టు 30: యువత సామాజిక సేవలో భాగస్వాములు కావాలని, అప్పుడే ఉన్నతమైన పౌరునిగా ఎదుగుతారని కమిషనరేట్ ఆఫ్ కాలేజీయట్ ఎడ్యుకేషన్ (ఉన్నత విద్యాశాఖ) అకడమిక్ అడ్వైజరీ ఆఫీసర్ ఇళ్ల రవి అన్నారు. ఏపి యువజన సర్వీసుల శాఖ, రెడ్‌క్రాస్, కాకరపర్తి భావనారాయణ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు విపత్తుల నివారణ, ప్రథమ చికిత్స అంశాలపై శిక్షణ తరగతుల శిబిరం ప్రారంభోత్సవ సభ ఆ కళాశాల సెమినార్ హాల్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇళ్ల రవి మాట్లాడుతూ యువత సమాజం పట్ల మరింత బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. యువజన సర్వీసుల శాఖ కృష్ణా జిల్లా ఆఫీసర్ రామచంద్ర రావు మాట్లాడుతూ యువతను ప్రోత్స హించేందుకు తమ శాఖ పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విజయవాడ శాఖ అధ్యక్షులు డాక్టర్ ఎస్ కేశవ రావుబాబు మాట్లాడుతూ యువత ఎంత బాధ్యతాయుతంగా ఉంటే ఆ సమాజం అంతగా అభివృద్ధిని సాధిస్తుందన్నారు. ప్రథమ చికిత్స అత్యంత విలువైనదన్నారు. రెడ్‌క్రాస్ రీసోర్స్‌పర్సన్ అన్నమ్మ కార్యక్రమానికి స్వాగతం పలుకగా కళాశాల అకడమిక్ డైరెక్టర్ జె పాండురంగారావు, ఎన్‌ఎస్‌ఎస్ పీవో డాక్టర్ ఎం సాంబశివ రావు తదితరులు మాట్లాడారు. మరో ప్రోగ్రామ్ ఆఫీసర్ వి శేషగిరిరావు వందన సమర్పణ చేశారు.

## సామాజిక సేవలో యువత భాగస్వామ్యం అవసరం

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** యువత సమాజం పట్ల మరింత బాధ్యతగా వ్యవహరించడంతో పాటు సమాజ సేవకు పాటుపడాలని కమిషనరేట్ ఆఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ అకడమిక్ అడ్వయిజర్ ఇళ్ల రవి అన్నారు. కొత్తపేట కేబీఎన్ కళాశాలలో ఏపీ యువజన సర్వీస్ శాఖ, రెడ్‌క్రాస్ సంస్థ, కేబీఎన్ కళాశాల జాతీయ సేవా పథకం సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు 'విపత్తుల నివారణ, ప్రథమ చికిత్స' అనే అంశాలపై శిక్షణ తరగతులను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ సామాజిక సేవలో యువత భాగస్వాములు కావాలని సూచించారు. యువతను మంచి పౌరులుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం పలు కార్యక్రమాలు నిర్వహిస్తోందని చెప్పారు. విపత్తులను ఎలా ఎదుర్కోవాలనే అంశంపై ఎంపిక చేసిన విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. యువజన సర్వీసుల శాఖ కృష్ణాజిల్లా అధికారి రామచంద్ర రావు మాట్లాడుతూ యువతను ప్రోత్సహించేందుకు తమ శాఖ పలు కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నగర శాఖ అధ్యక్షుడు డాక్టర్ కేశవరావుబాబు మాట్లాడుతూ యువత ఎంత బాధ్యతాయుతంగా ఉంటే ఆ సమాజం అంతగా అభివృద్ధిని సాధిస్తుందని అన్నారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ రీసోర్స్ పర్సన్ అన్నమ్మ, ప్రిన్సిపల్ నారాయణరావు, అధ్యాపకులు సాంబశివరావు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రవి



పాతబస్తీలో జరిగిన సభలో మాట్లాడుతున్న ఇళ్ల రవి, హాజరైన విద్యార్థులు

## యువత సామాజిక సేవలో భాగస్వాములు కావాలి

- కమిషనరేట్ ఆఫ్ కాలేజీయట్ ఎడ్యుకేషన్ అకడమిక్ అడ్వైజర్ రవి

**వన్‌టౌన్ :** యువత సామాజిక సేవలో భాగస్వాములు కావాలని, అప్పుడే ఉన్నత పౌరులుగా ఎదుగుతారని కమిషనరేట్ ఆఫ్ కాలేజీయట్ ఎడ్యుకేషన్ (ఉన్నత విద్యాశాఖ) అకడమిక్ అడ్వైజర్ ఇళ్ల రవి అన్నారు. రాష్ట్ర యువజన సర్వీసుల శాఖ, రెడ్ క్రాస్, కాకరపర్తి భావన్నారాయణ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్‌ఎస్‌ఎస్) విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు విపతుల నివారణ (డిజష్టర్ మేనేజ్‌మెంట్), ప్రథమ చికిత్స అంశాలపై శిక్షణా తరగతుల శిబిరం ప్రారంభోత్సవ సభ ఆ కళాశాల సెమినార్ హాలులో బుధవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ యువత సమాజం పట్ల మరింత బాధ్యతాయుతంగా ఉండాలన్నారు. యువజన సర్వీసుల శాఖ జిల్లా అధికారి రామచంద్రరావు మాట్లాడుతూ యువతకు ఉపాధి అవకాశాలు అందించేందుకు, వాటిని అందిపుచ్చుకునేందుకు అవసరమైన శిక్షణ తమ శాఖ అందిస్తోందన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విజయవాడ శాఖ అధ్యక్షుడు డాక్టర్ ఎన్.కేశవరావు బాబు మాట్లాడుతూ యువత ఎంత బాధ్యతాయుతంగా ఉంటే సమాజం అంతగా అభివృద్ధి సాధిస్తుందన్నారు. ఐఎంఏ పక్షాన పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వివరించారు. రెడ్‌క్రాస్ రీసోర్స్ పర్సన్ అన్నమ్మ కార్యక్రమానికి స్వాగతం పలకగా కళాశాల అకడమిక్ డైరెక్టర్ జె.పాండురంగారావు, ఎన్‌ఎస్‌ఎస్ పీవో ఎం.సాంబశివ రావు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Thu, 31 August 2017
epaper.andhrajyothy.com//c/21752839

## సమాజ వికాసానికి యువతే కీలకం



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఇళ్ల రవి

**వన్‌టౌన్, ఆగస్టు 30 (కేఎన్‌ఎన్):** సమాజ వికాసానికి యువత పాత్ర అత్యంతకీలకమని, ప్రస్తుత సమాజంలో యువత పెడత్రోవ పట్టకుండా సామాజిక సేవలో భాగస్వాములు కావాలని కమీషనరేట్ ఆఫ్ కాలేజీయట్ ఎడ్యుకేషన్ (ఉన్నత విద్యాశాఖ) అకడమిక్ అడ్వైజరీ అధికారి ఇళ్ళ రవి అన్నారు. ఏపి యువజనసర్వీసులశాఖ, రెడ్ క్రాస్, కెబియన్ కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ ఎస్ఎస్) విభాగాల సంయుక్త ఆధ్వర్యం లో విద్యార్ధులకు విపత్తుల నివారణ (డి జస్టర్ మేనేజ్‌మెంట్), ప్రథమ చికిత్స అంశాలపై శిక్షణా తరగతుల శిబిరాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రవానికి ముఖ్య అతిథిగా రవి విచ్చేసి ప్రసంగించారు. సవమాజం పట్ల మరింత బాధ్యతాయుతంగా యువత ఉండాలన్నారు. సవమాజ వికాసానికి యువత పాత్ర అత్యంత కీలకమైందన్నారు. వ్యక్తి ప్రవమాదానికి లోనైనప్పుడు ప్రథవు చికిత్స ప్రాణాపాయం నుంచి కాపాడుతుందన్నారు. ఈ రెండు అంశాలపై ఎంపిక చేసిన విద్యా ర్థులకు శిక్షణ ఇచ్చేందుకు శిబిరాన్ని నిర్వహిం చటం అభినందనీయ మన్నా రు. యువజన సర్వీసులశాఖ కృష్ణా జిల్లా అధికారి రామచంద్రరావుమాట్లాడుతూ యువతకు ఉపాధి అవకా శాలను అందించేందుకు, వారికి ఆ అవకాశాలను అందిపుచ్చుకునేందుకు అవసరమైనశిక్షణను కూడా తమ శాఖ ఇస్తోందన్నారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ విజయవాడ శాఖ అధ్యక్షు లు డాక్టర్ కేశవరావుబాబు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి. నారాయణరావు, అధ్యాపకులు జె. పాండురంగారావు, ఎన్‌ఎస్‌ఎస్ పీవో డాక్టర్ ఎం. సాంబ శివరావు, వి. శేషగిరి రావు పాల్గొన్నారు.

విజయవాడ ఆంధ్రప్రభ Thu, 31 August 2017
epaper.prabhanews.com//c/21752336

# అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన





అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఎదుర్కోవలసిన విషయాలను వివరిస్తూ కేబీఎన్ కాలేజీలో విన్యాసాలు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది

**వన్‌టౌన్ :** అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని కొత్తపేట ఫైర్‌స్టేషన్ ఆఫీసర్ డి.గోపాలరావు అన్నారు. ఏపీ యువజన సర్వీసుల శాఖ, రెడ్ క్రాస్, కేబీఎన్ కళాశాల జాతీయ సేవా పథకం విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు విపత్తుల నివారణ (డిజస్టర్ మేనేజ్‌మెంట్) ప్రథమ చికిత్స అంశాలపై శిక్షణ తరగతుల్లో భాగంగా రెండో రోజు పలు అంశాలపై నిపుణులు విద్యార్థులకు వివరించారు. ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు అవగాహన లేక నష్టం ఎక్కువగా ఉంటోందన్నారు. అగ్ని ప్రమాదంలో చిక్కుకున్న వ్యక్తులను ఏ విధంగా బయటకు తీసుకురావాలనే అంశాలను తెలియజేశారు. గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల వైద్యుడు ప్రొఫెసర్ కె.విజయశేఖర్ ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించారు. గుండె నొప్పి, రోడ్డు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు బాధితుడిని వైద్యశాలకు తీసుకెళ్లేలోపు ఎలాంటి చర్యలు తీసుకోవాలో వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, అకడమిక్ డైరెక్టర్ జె.పాండురంగారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.భాగ్యకుమార్, రెడ్‌క్రాస్ రిసోర్స్ పర్సన్ అన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి Fri, 01 September 2017
epaper.andhrajyothy.com//c/21783990

# అగ్నిప్రమాదాలపై అప్రమత్తత అవసరం

పాతబస్తీ, ఆగస్టు 31: అగ్నిప్రమాదాలపై ప్రతిఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని కొత్తపేట ఫైర్‌స్టేషన్ ఆఫీసర్ డి గోపాలరావు అన్నారు. ఎపి యువజన సర్వీసుల శాఖ, రెడ్ క్రాస్, కెబిఎన్ కళాశాల జాతీయ సేవా పథకం విభాగం సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థులకు విపత్తుల నివారణ (డిజాస్టర్ మేనేజ్‌మెంట్), ప్రథమ చికిత్స అంశాలపై శిక్షణ తరగతుల్లో భాగంగా రెండోరోజు శిక్షణ ఇచ్చారు. అందులో భాగంగా ఫైర్ ఆఫీసర్ గోపాలరావు మాట్లాడుతూ అగ్నిప్రమాదాలపై అవగాహన కలిగి ఉన్నప్పుడు వాటిని ఎదుర్కోవటానికి అవకాశముంటుందన్నారు. అవగాహన లేకపోతే తీవ్రత అధికమై నష్టం భారీగా ఉంటుందన్నారు. గ్యాస్ లీకేజీ జరిగినప్పుడు, అగ్నిప్రమాదాలు జరగకుండా తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. గుంటూరు ప్రభుత్వ వైద్య కళాశాల వైద్యుడు ప్రా.కోలా విజయశేఖర్ ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించారు. ప్రధానంగా గుండెనొప్పి, రోడ్డు ప్రమాదాలు, అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు వైద్యశాలకు తరలించేలోపు తీసుకోవలసిన చర్యలను వివరించారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు ఏ విధంగా మంటలను ఆర్పాలి అనే విషయాలను విన్యాసాల ద్వారా వివరించి అబ్బురపరిచారు. ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు, అకడమిక్ డైరెక్టర్ జె.పాండురంగారావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ టి.భాగ్యకుమార్, రెడ్‌క్రాస్ రిసోర్స్ పర్సన్ అన్నమ్మ తదితరులు ప్రసంగించారు.



అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

## అవగాహనతోనే ప్రమాదాల నివారణ



మంటలను ఆర్పే తీరును విద్యార్థులకు వివరిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

**చిట్టినగర్, న్యూస్‌టుడే:** అవగాహనతో అగ్ని ప్రమాదాలను నివారించవచ్చని కొత్తపేట అగ్నిమాపక కేంద్రం అధికారి డి.గోపాలరావు అన్నారు. ఏపీ యువజన సర్వీసుల శాఖ, రెడ్ క్రాస్ సంస్థ, కేబీఎన్ కళాశాల ఎన్.ఎస్.ఎస్. సంయుక్త ఆధ్వర్యంలో గురువారం విపత్తుల నివారణ, ప్రథమ చికిత్స అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అవగాహన లేకపోవడం వల్లనే ప్రమాదాలు అధికం అవుతున్నాయని పేర్కొన్నారు. గ్యాస్ లీకైనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మంటలను ఆర్పే విధానం తదితర అంశాలను ప్రదర్శన ద్వారా విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో డాక్టర్ కోలా విజయశేఖర్, కళాశాల ప్రధానాచార్యులు నారాయణరావు, భాగ్యకుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాలపై అవగాహన అవసరం

**వన్‌టౌన్ :** అగ్నిప్రమాదాలపై అవగాహన పెంచుకుంటే ఒకవేళ ప్రమాదాలు జరిగినపుడు నష్టాన్ని భారీగా తగ్గించే అవకాశముంటుందని కొత్తపేట ఫైర్‌స్టేషన్ ఆఫీసర్ డి.గోపాలరావు అన్నారు. రాష్ట్ర యువజన సర్వీసులు శాఖ, రెడ్‌క్రాస్, కేబీఎన్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో విపత్తుల నివారణ, ప్రథమచికిత్స అంశాలపై మూడు రోజుల పాటు స్థానిక కేబీఎన్ కళాశాలలో జరుగుతున్న శిక్షణా శిబిరంలో భాగంగా గురువారం పలు అంశాలపై ఆయా రంగాలకు చెందిన నిపుణులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. గోపాలరావు మాట్లాడుతూ అగ్నిప్రమాదాలు జరిగినప్పుడు ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా స్పందించాలన్నారు. ప్రధానంగా గ్యాస్‌లీకేజీ, భవనాల్లో ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి వివరించారు. ప్రథమ చికిత్సపై రీసోర్స్ పర్సన్‌గా హాజరైన గుంటూరు వైద్య కళాశాల ప్రొఫెసర్ కోలా విజయశేఖర్ గుండెనొప్పి, అగ్నిప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలను వివరించారు. అగ్నిమాపక శాఖ సిబ్బంది గ్యాస్‌లీకేజీ జరిగినప్పుడు ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో విద్యార్థులకు ప్రయోగపూర్వకంగా వివరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి.నారాయణరావు, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ టి.భాగ్యకుమార్, అకడమిక్ డైరెక్టర్ జె.పాండురంగారావు, రెడ్‌క్రాస్ రీసోర్స్ పర్సన్ అన్నమ్మ తదితరులు ప్రసంగించారు.



సాక్షి Fri, 01 September 2017
epaper.sakshi.com//c/21783978